Class : X
School Name :

# Half Yearly Examination - 2014 - 15
# Social Studies Paper - I

Max.Marks - 50

Time - 2 Hours

## Part - A

Max.Marks - 35

### Section - I

**సూచనలు : ప్రతి గ్రూపు నుండి 2 ప్రశ్నలకు తగ్గకుండా ఏవైనా 5 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **5 X 2 = 10 M**

### Group - A

1. "భూగర్భ జలాలు అందరికీ చెందిన వనరులు" మీ అభిప్రాయాన్ని వివరించుము ?
2. లింగ నిష్పత్తి చాలా ఎక్కువగాని, చాలా తక్కువ గాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి ?
3. విమానాశ్రయ నగరం అంటే ఏమిటి ? దాని నిర్మాణ స్వరూపం ఏవిధంగా ఉంటుందో వివరించండి ?
4. పట్టణ ప్రాంతాలలో ఉద్యోగాలు దొరకటానికకి పరిచయాలు, సంబంధాలు ఎందుకు అవసరమో మీ మాటల్లో వ్యాఖ్యానించండి ?

### Group - B

5. మూడు రంగాలలో స్థూల జాతీయోత్పత్తి వాటా పైచార్టుల ఆధారంగా ఈ క్రింది పట్టికను నింపండి ?




• Look at the above pie charts and fill in the following table.

| sector | Employment (%) | | Gross Domestic Product (%) | |
|---|---|---|---|---|
| | 1972-73 | 2009-10 | 1972-73 | 2009-10 |
| Agriculture | | | | |
| Industry | | | | |
| Services | | | | |

6. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలోని గ్రామీణ ప్రాంతంలోని కుటుంబం 2009 – 10 లో చౌకధర దుకాణాల నుంచి తమకు అవసరమైన దానిలో 53%, 33% కొనుక్కున్నాయి. మిగిలిన బియ్యం బజారు నుంచి కొనుక్కుంటారు. బెంగాల్, అసోంలలో 11%,6% బియ్యం మాత్రమే పౌర సరఫరా దుకాణాల నుంచి కొనుక్కుంటున్నాయి. ఏ రాష్ట్ర ప్రజలు మెరుగ్గా ఉన్నారు ? ఎందుకు ?
7. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు వివరించుము ?
8. అల్ప ఉపాధి అంటే ఏమి అర్థం చేసుకున్నారు ? పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి ?

### Section - II

**సూచన : ఈ క్రింది వాటిలో 4 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **4 X 1 = 4 M**

9. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏదో తెలపండి ?
10. ఢిల్లీలో జనాభా పెరుగుదలకు కారణమ ఏమై ఉండవచ్చునో రెండు వాక్యాలలో వ్రాయండి ?
11. 'నివాస ప్రాంతం' అని దేనిని అంటాము ?
12. 'కాలానుగుణ వలస' అంటే ఏవిధంగా అర్థం చేసుకోవచ్చు ?
13. స్థూల జాతీయ ఉత్పత్తి' అంటే ఏవిధంగా నిర్వచించవచ్చును ?
14. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలకు కొన్ని ఉదాహరణలివ్వండి ?

## Section - III

**సూచనలు : ప్రతి గ్రూపు నుండి 2 ప్రశ్నలు చొప్పున మొత్తం 4 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **4 X 4 = 16 M**

## Group - A

15. ప్రపంచ జనాభా గతం భవిష్యత్ అంచనా

World historical and predicted populations (in millions)

| Region | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| World | 458 | 580 | 682 | 978 | 1,650 | 2,521 | 5,978 | 7,052 | 8,909 | 9,746 |
| Africa | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1,052 | 1,766 | 2,308 |
| Asia | 243 | 339 | 436 | 635 | 947 | 1,402 | 3,634 | 4,250 | 5,268 | 5,561 |
| Europe | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| Latin America and the Caribbean | 39 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| Northern America | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| Oceania | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |

అ) ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు కావటానికి ఎన్ని శతాబ్దాలు పట్టింది ?

ఆ) 1800 సం॥ నాటికి ఏ ఖండాలలో జనాభా తగ్గిందో చెప్పండి ?

ఇ) ఏ ఖండంలో ఎక్కువ కాలం పాటు అధిక జనాభా ఉంది ?

ఈ) భవిష్యత్తులో జనాభా గణనీయంగా తగ్గనున్న ఖండం ఏదైనా ఉందా ?

16. ఏ.జి.డబ్లు విషయంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు ఏవి ?

17. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా వేగంగా పెరగటానికి గల కారణాలు ఏమై ఉండవచ్చునో వివరించండి ?

18. నీటి సంరక్షణను మెరుగు పరుచుకోవడానికి హివారే బజారులో వ్యవసాయంలో ఏఏ పద్ధతులపై నియంత్రణ విధించారో వివరించి, ఆ పద్ధతులు ఎంత వరకు సమంజసమైనవి అని మీరు భావిస్తున్నారో వ్యాఖ్యానించండి ?

## Group - B

19. సేవా రంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది ? కొన్ని ఉదాహరణలతో వివరించండి ?

20. భారత దేశంలో పరిశ్రమల వారిగా కార్మికుల వివరాలు.

Table: 3.1 Distribution of Workers in India , 2009-2010 (%)

| Sector | Place of Residence | | Sex | | All workers |
|---|---|---|---|---|---|
| | Rural | Urban | Male | Female | |
| Agriculture Sector | 68 | 8 | 47 | 69 | 53 |
| Industry Sector | 17 | 34 | 34 | 16 | 22 |
| Services Sector | 15 | 58 | 19 | 15 | 25 |
| Total | 100 | 100 | 100 | 100 | 100 |

అ) వ్యవసాయ రంగంలోని కార్మికులు ఎక్కువ మంది ఎచ్చట నివశిస్తున్నారు ?

ఆ) సేవల రంగం పనితీరు ఏవిధంగా ఉంది ?

ఇ) ఏ రంగంలో స్త్రీలు తక్కువగా పనిచేస్తున్నారు ?

ఈ) పై పట్టికపై మీ అభిప్రాయం ఏమిటో వివరించుము ?

21. పట్టణీకరణ అంటే ఏమిటి ? పట్టణీకరణ వల్ల ఏలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయో వివరించండి ?

22. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఈ క్రింది అంశాలలో రక్షణ కావాలి. (కూలి, భద్రత, వైద్యం) ఉదాహరణలతో చర్చించండి ?

## Section - IV

**సూచన : భారతదేశ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించండి.** **5 X 1 = 5 M**

23. అ) 1) కర్కట రేఖ 2) 82 1/2 తూర్పురేఖాంశం 3) దక్కన్ పీఠభూమి 4) నర్మదా నది 5) ఇందిరా పాయింట్

**(లేక)**

ఆ) 1) అనైముడి శిఖరం 2) ఆరావళి పర్వతాలు 3) పశ్చిమ కనుమలు 4) కృష్ణా నది పరివాహక ప్రాంతం 5) లక్షదీవులు

Time - 30 Min

# Part - B

Max.Marks - 15

**I ఈ క్రింది వాటికి సరైన సమాధానమును కనుగొనండి :** **20 X 1/2 = 10 M**

1. గంగా నది ఈ రెండు నదుల కలయికగా చెప్పవచ్చు [ ]
   a) యమున – చెంబల్ b) భగీరథి – అలకనంద c) గంగోత్రి – యమున d) సోన్ – బెట్వా
2. తుంగభద్రా నది ఈ నది యొక్క ఉపనది [ ]
   a) గోదావరి b) కృష్ణా c) నర్మదా d) తపతి
3. భారతదేశంలోని శ్రామికులలో అవ్యవస్థీకృత రంగంలో పనిచేయు వారి శాతం [ ]
   a) 92% b) 29% c) 39% d) 93%
4. మన దేశంలో జనాభా లెక్కల సేకరణ ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది [ ]
   a) 8 సం॥లు b) 9 సం॥లు c) 10 సం॥లు d) 11 సం॥లు
5. 1947 లో భారతదేశ అక్షరాశ్యత శాతం [ ]
   a) 12% b) 13% c) 14% d) 15%
6. 2011 లో భారతదేశ జనసాంద్రత [ ]
   a) 324 b) 342 c) 382 d) 328
7. ఈ క్రింది వాటిలో మహానగరం కానిది [ ]
   a) ముంబై b) ఢిల్లీ c) కోల్‌కతా d) చెన్నై
8. గ్రామీణ కార్మికులపై జాతీయ కమీషన్ ఏ సం॥లో నివేదిక ఇచ్చారు. [ ]
   a) 1989 b) 1990 c) 1991 d) 1992
9. 'ఓనం' పండుగ ఈ రాష్ట్రంలో ఘనంగా జరుగుతుంది [ ]
   a) కేరళ b) గోవా c) సిక్కిం d) త్రిపుర
10. భారతదేశం వలసల చట్టాన్ని ఏ సం॥లో చేసింది [ ]
    a) 1993 b) 1983 c) 1973 d) 1963
11. 2001 – 2011 మధ్య కాలంలో పట్టణ జనాభా ఎంతకు పెరిగింది [ ]
    a) 7.1 కోట్లు b) 8.1 కోట్లు c) 9.1 కోట్లు d) 10.1 కోట్లు
12. 'సువర్ణ భూమి' అంతర్జాతీయ విమానాశ్రయం ఇచ్చట కలదు [ ]
    a) న్యూయార్క్ b) ఇంగ్లాండ్ c) కైరో d) బ్యాంకాక్
13. భింభేట్కా గుహలు ఈ రాష్ట్రంలో కలవు [ ]
    a) గోవా b) మధ్యప్రదేశ్ c) ఉత్తర్‌ప్రదేశ్ d) ఏదీకాదు
14. ప్రస్తుతం భారతదేశ ఫెర్టిలిటి శాతం [ ]
    a) 1.9% b) 2.7% c) 3.7% d) 9.1%
15. రాంపురం గ్రామం ఇచ్చట కలదు [ ]
    a) పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్ b) తూర్పు ఉత్తర్‌ప్రదేశ్ c) దక్షిణ ఉత్తర్‌ప్రదేశ్ d) మధ్య ఉత్తర్‌ప్రదేశ్
16. గోదావరి నది జన్మస్థానం [ ]
    a) మహాబలేశ్వరం b) నాశికా త్రయంబకేశ్వరం c) పళని కొండలు d) నీలగిరి కొండలు
17. భారతదేశం సుమారు ఈ రేఖాంశాల మధ్య కలదు [ ]
    a) $8^0$ - $37^0$ తూ॥రే. b) $68^0 7`$ - $97^0 25`$ తూ॥రే. c) $37^0 8`$ - $47^0 8`$ తూ॥రే. d) ఏదీకాదు
18. భారతదేశంలో అత్యంత పొడువైన కాలువ [ ]
    a) బకింగ్‌హాం కాలువ b) మయురాక్షి c) ఇందిరాగాంధీ d) పెన్నార్ కాలువ
19. ఆధునీకరణ / నవీకరణను సూచించునది [ ]
    a) వ్యవసాయ రంగం b) పారిశ్రామిక రంగం c) సేవారంగం d) a,b & c
20. ప్రపంచ మానవాభివృద్ధి సూచికలో భారతదేశ స్థానం [ ]
    a) 92 b) 136 c) 146 d) 149

**II ఈ క్రింది ఖాళీలను పూరించండి** **5 X 1/2 = 2 1/2 M**

21. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ..........................................................
22. కూడంకుళం అణువిద్యుత్ కేంద్రం .......................................................... లో కలదు.
23. జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది ..........................................................
24. జనాభా సేకరణకు సంబంధించి అత్యంత మౌలిక లక్షణం ..........................................................
25. ప్రస్తుత భారతదేశ ప్రధానమంత్రి ..........................................................

**III** **జతపరచండి** **5 X 1/2 = 2 1/2 M**

| | A | | B |
|---|---|---|---|
| 26. | చిల్కా సరస్సు | [ ] | a) కేంద్రప్రభుత్వం |
| 27. | వ్యవస్థీకృత రంగం | [ ] | b) తమిళనాడు |
| 28. | కూడంకుళం | [ ] | c) ఒడిశా |
| 29. | సెన్సెస్ ఆఫ్ ఇండియా | [ ] | d) కార్మికులకు ఉద్యోగ భద్రత |
| 30. | రాజీవ్ గాంధి అంతర్జాతీయ విమానాశ్రయం | [ ] | e) హైదరాబాద్ |
| | | | f) మహారాష్ట్ర |